APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : అనంతపురం / శ్రీ సత్యసాయి ఎడిటర్ : సి హరికృష్ణ గురువారం 02, జూలై 2026 సంపుటి: 01 సంచిక :37 పేజీలు : 04 వెల: 2-00/-

## సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు

- చట్టాన్ని అతిక్రమిస్తే ఉపేక్షించబోమన్న పవన్ కల్యాణ్
- బాధితుల కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు



అమరావతి, జూలై 1 : సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వాక్ స్వాతంత్ర్యం పేరుతో ఇతరుల హక్కులను కాలరాయడం, అసత్య ప్రచారాలు చేయడం, వ్యక్తిగత దూషణలకు పాల్పడటం చట్టవిరుద్ధమని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నప్పటికీ, ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. మత విశ్వాసాలను కించపరచడం రాజ్యాంగం కల్పించిన హక్కు కాదని పవన్ కల్యాణ్ అన్నారు. దేవుళ్లు, దేవతలపై ఉద్దేశపూర్వకంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం, వ్యక్తులను దూషించడం, ప్రాణహాని బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని చెప్పారు.

2లో



2లో

## చర్చలే కావాలి..

### కానీ యుద్ధానికీ సిద్ధమే: ఇరాన్

- అమెరికాతో కీలక చర్చలకు ముందు ఇరాన్ ఘాటు హెచ్చరిక
- అణు కార్యక్రమంపై రాజీ లేదని స్పష్టం చేసిన టెహ్రాన్
- ఒప్పందం ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక

దోహా, జూలై 1 : ఖతార్ రాజధాని దోహాలో అమెరికా, ఇరాన్ మధ్య కీలక దౌత్య చర్చలు ప్రారంభం కానున్న వేళ టెహ్రాన్ అగ్రరాజ్యానికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

## వ్యాపారులకు ఊరట..

### గ్యాస్ ధరలు భారీగా తగ్గింపు..!



2వ పేజీలో

- 19 కిలోల సిలిండర్‌పై రూ.183.50 వరకు కోత
- హైదరాబాద్‌లో రూ.176 తగ్గిన ధర
- గృహ వినియోగదారులకు మాత్రం నిరాశే

న్యూఢిల్లీ, జూలై 1 : వాణిజ్య అవసరాల కోసం ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్లను వినియోగించే వ్యాపారులకు చమురు మార్కెటింగ్ సంస్థలు శుభవార్త చెప్పాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలను భారీగా తగ్గించాయి. ఈ ఏడాదిలో

## లబ్ధిదారుల ఇంటికే వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన సీఎం



నెల్లూరు, జూలై 1 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గంలోని పున్నపువారిపాలెం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్లు అందజేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించారు. పింఛన్ పంపిణీ పారదర్శకంగా, సకాలంలో ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఎస్సీ కాలనీని సందర్శించిన ముఖ్యమంత్రి, లబ్ధిదారురాలు పద్మమ్మకు వితంతు పింఛన్ కింద రూ.4 వేల నగదును అందజేశారు. అలాగే దివ్యాంగురాలు తులశమ్మకు రూ.15 వేల దివ్యాంగ పింఛన్‌ను స్వయంగా అందించారు. లబ్ధిదారులకు పింఛన్లు అందజేసిన అనంతరం వారిని ఆప్యాయంగా పలకరించి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. పింఛన్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి నెలా ఇంటి వద్దకే పింఛన్ అందడం వల్ల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా పోయిందని పేర్కొన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా యంత్రాంగం పనిచేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పింఛన్ పంపిణీలో ఎలాంటి జాప్యం, అవకతవకలు చోటుచేసుకోకుండా పారదర్శకంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు..

## విద్యా సంస్కరణలకు రాష్ట్రపతి ప్రశంసలు..!



2లో

- లోకేశ్ కృషిని అభినందించిన ద్రౌపది ముర్ము
- దేశానికే ఆదర్శంగా ఏపీ విద్యా విధానం నిలవాలని ఆకాంక్ష

అనంతపురం, జూలై 1 : ఆంధ్రప్రదేశ్‌లో విద్యా రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశంసలు కురిపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న మార్పులు సానుకూల ఫలితాలను ఇస్తున్నాయని పేర్కొన్నారు. విద్యా నాణ్యతను పెంచడంతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించే దిశగా తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. ఇదే ఉత్సాహంతో సంస్కరణలను కొనసాగించాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు సూచించారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆమెకు వీడ్కోలు పలికేందుకు హెలికాప్టర్ వద్దకు వెళ్లిన మంత్రి లోకేశ్‌ను రాష్ట్రపతి ప్రత్యేకంగా తన వద్దకు పిలిచి మాట్లాడారు.




2లో

## వైద్యుల సేవలు సమాజానికి భరోసా

- ప్రొద్దుటూరులో వైద్యుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి
- ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత
- వైద్యుల సేవలతో ప్రభుత్వ వైద్య వ్యవస్థపై పెరిగిన ప్రజల విశ్వాసం

## కర్నూలు జీజీహెచ్ పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్సీపీ అండ

- తాడేపల్లిలో వైఎస్ జగన్‌ను కలిసిన ఉద్యోగులు
- న్యాయపరమైన సహాయం అందిస్తామని హామీ



తాడేపల్లి, జూలై 1 : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో విధుల నుంచి తొలగించబడిన కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయనను కలిసిన కార్మికులు తమ సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగాలు కోల్పోవడంతో తమ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

2వ పేజీలో

## హైదరాబాద్‌కు కృత్రిమ మేధ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ

- ముఖ్యమంత్రి సమక్షంలో అనలాగ్, ఎంఈఐఎల్ ప్రతినిధులతో కీలక సమావేశం
- మేధో నగరాల నిర్మాణంపై విస్తృత చర్చ

2వ పేజీలో



## బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

- విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ప్రమాదం
- టైర్ పేలడంతో అదుపుతప్పిన బస్సు
- 10 మందికి గాయాలు.బస్సులో 46 మంది ప్రయాణికులు



3లో

హైదరాబాద్, జూలై 1 : పోక్సో కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం తదుపరి విచారణను జులై 3వ తేదీకి వాయిదా వేసింది. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణలో తమ వాదనలు వినిపించాలని ఆదేశించింది.

మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో పేట్‌బషీరాబాద్ పోలీసులు బండి భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆయన చర్లపల్లి కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఇటీవల పరీక్షలకు హాజరయ్యేందుకు కోర్టు వారంరోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా, గడువు ముగియడంతో జూన్ 26న తిరిగి జైలుకు వెళ్లారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు గత మే నెలలో మొయినాబాద్‌లోని అనన్య హౌస్ ఫామ్‌హౌస్‌కు బండి భగీరథ్‌ను తీసుకెళ్లి ఘటన పునర్నిర్మాణం నిర్వహించారు. ఘటన జరిగినట్లు ఆరోపణలు ఉన్న ప్రాంతంలో నిందితుడితో కలిసి ఆ రోజు జరిగిన పరిణామాలపై వివరాలు సేకరించారు. ఫామ్‌హౌస్‌లో సుమారు గంటపాటు విచారణ నిర్వహించి కేసుకు సంబంధించిన కీలక అంశాలను నమోదు చేశారు.

# చర్చలే కావాలి.. కానీ యుద్ధానికి సిద్ధమే - ఇరాన్

(మొదటి పేజీ తర్వాత)

తాము శాంతియుత చర్చలకు కట్టుబడి ఉన్నప్పటికీ, అమెరికా ఒప్పందాలను ఉల్లంఘిస్తే లేదా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోతే యుద్ధానికి కూడా వెనుకాడబోమని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్, చర్చల ప్రధాన ప్రతినిధి మహమ్మద్ బాగెర్ గాలిబాఫ్ స్పష్టం చేశారు. తమ దేశ అణు హక్కుల విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, అది ఇరాన్‌కు లక్ష్మణరేఖ అని తేల్చిచెప్పారు. అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందంలోని కీలక నిబంధనలను పూర్తిగా అమలు చేసే వరకు తదుపరి దశ చర్చలకు వెళ్లబోమని ఇరాన్ ప్రకటించింది. ముఖ్యంగా లెబనాన్‌లో యుద్ధానికి ముగింపు పలకడం, ఆ దేశ సార్వభౌమత్వాన్ని పరిరక్షించడం, ఇరాన్ చమురు ఎగుమతులపై ఉన్న ఆంక్షలను పూర్తిగా తొలగించడం, అలాగే హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలకు భద్రత కల్పించడం వంటి అంశాలపై టెహ్రాన్ పట్టుదలగా ఉందని గాలిబాఫ్ తెలిపారు.

2015లో కుదిరిన అణు ఒప్పందాన్ని అమెరికా ఏకపక్షంగా ఉల్లంఘించిన విషయాన్ని గాలిబాఫ్ మరోసారి గుర్తు చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ఎలాంటి హామీలనైనా ఆచరణలో చూసిన తర్వాతే ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. అదే సమయంలో లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య సంబంధాల సాధారణీకరణ కోసం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చేస్తున్న ప్రయత్నాలు ప్రస్తుత అవగాహన ఒప్పందానికి విరుద్ధమని ఆరోపించారు. అమెరికా విధించిన ఆంక్షలు సడలించిన తర్వాత తమ దేశ చమురు ఎగుమతులు గణనీయంగా పెరిగాయని ఇరాన్ వెల్లడించింది. ప్రస్తుతం రోజుకు 40 లక్షల బారెళ్లకు పైగా చమురు ఎగుమతి చేస్తున్నట్లు గాలిబాఫ్ తెలిపారు. చమురు ఆదాయం పెరగడంతో దేశ ఆర్థిక వ్యవస్థ క్రమంగా కోలుకుంటోందని, భవిష్యత్తులో ఎగుమతులను మరింత విస్తరించేందుకు చర్యలు చేపడుతున్నామని చెపారు.

# సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు

(మొదటి పేజీ తర్వాత)

నిర్మాణాత్మక విమర్శలను ప్రభుత్వం ఎల్లప్పుడూ స్వాగతిస్తుందని, అయితే దుష్ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు.

సైబర్ వేధింపులు, పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించే పోస్టులు, తప్పుడు ప్రచారాలు ఇటీవల పెరుగుతున్నాయని ఉప ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు వ్యక్తిగత జీవితాలతో పాటు సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని అన్నారు. నేరాలకు పాల్పడిన వారికి కులం, మతం, రాజకీయ అనుబంధం అనే తేడా ఉండదని స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేధింపులకు గురవుతున్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని పవన్ కల్యాణ్ భరోసా ఇచ్చారు. ఈ అంశాల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. బాధితులు తగిన ఆధారాలతో ఫిర్యాదు చేస్తే వెంటనే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని ప్రజలకు పవన్ కల్యాణ్ సూచించారు. అసత్య ప్రచారాలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు, బెదిరింపులు, పరువు నష్టం కలిగించే పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలను సమాజానికి ఉపయోగపడే విధంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ద్వారా నేరాలకు పాల్పడే వారిపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రజల హక్కులు, గౌరవాన్ని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

# విద్యా సంస్కరణలకు రాష్ట్రపతి ప్రశంసలు..!

(మొదటి పేజీ తర్వాత)

ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పుల గురించి ప్రస్తావిస్తూ వాటిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థి కేంద్రంగా అమలు చేస్తున్న కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత మంచి ఫలితాలను అందిస్తాయని అభిప్రాయపడ్డారు.

స్నాతకోత్సవ సభలో మంత్రి లోకేశ్ చేసిన ప్రసంగాన్ని కూడా రాష్ట్రపతి ప్రశంసించారు. పట్టభద్రులకు జీవితంలో ముందుకు సాగేందుకు అవసరమైన ఆలోచనలు, విలువలు, లక్ష్యాల గురించి ఆయన ఇచ్చిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని పేర్కొన్నారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా ప్రసంగం సాగిందని, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఇచ్చిన పిలుపు ప్రశంసనీయమని తెలిపారు. రాష్ట్రంలో విద్యా రంగాన్ని ఆధునికీకరించే లక్ష్యంతో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదల, డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ



ప్రమాణాలకు అనుగుణంగా బోధనా విధానాల్లో మార్పులు వంటి చర్యలకు ప్రాధాన్యం ఇస్తోంది. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు స్పష్టం చేసింది.

రాష్ట్రపతి చేసిన ప్రశంసలు రాష్ట్ర ప్రభుత్వ విద్యా విధానానికి మరింత గుర్తింపు తీసుకొచ్చాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా విద్యా రంగంలో పోటీ పెరుగుతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచే అవకాశముందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని విశ్లేషిస్తున్నారు. రాష్ట్రపతి చేసిన వ్యాఖ్యలు విద్యాశాఖ అధికారులతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపాయి. విద్యా రంగంలో ప్రారంభించిన సంస్కరణలను మరింత విస్తరించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, రాష్ట్రపతి అభినందనలు ఆ దిశగా మరింత ప్రోత్సాహాన్ని అందించాయని అధికారులు పేర్కొంటున్నారు. దేశానికే ఆదర్శంగా నిలిచే విద్యా వ్యవస్థను రూపొందించాలన్న లక్ష్య సాధనకు ఈ ప్రశంసలు మరింత బలాన్ని ఇచ్చాయని అభిప్రాయపడుతున్నారు.

# బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



ఘటన పునర్నిర్మాణం అనంతరం నిందితుడిని కూకట్‌పల్లి డీసీపీ కార్యాలయానికి తరలించి, కేసు పర్యవేక్షణాధికారి సమక్షంలో మరోసారి విచారించారు. బాధితురాలితో పరిచయం, ఘటనకు ముందు, తర్వాత జరిగిన పరిణామాలపై వివరణలు సేకరించినట్లు సమాచారం. ఈ మొత్తం ప్రక్రియలో కోర్టు ఆదేశాల మేరకు నిందితుడి న్యాయవాదులు కూడా ఆయన వెంట ఉన్నట్లు తెలిసింది. కేసు ప్రస్తుతం దర్యాప్తు దశలో కొనసాగుతోంది. బెయిల్ పిటిషన్‌పై తుది నిర్ణయం హైకోర్టులో తదుపరి విచారణ అనంతరం వెలువడనుంది. కేసుకు సంబంధించిన దర్యాప్తును పోలీసులు కొనసాగిస్తుండగా, విచారణ పూర్తయ్యే వరకు మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# వైద్యుల సేవలు సమాజానికి భరోసా

(మొదటి పేజీ తర్వాత)

ప్రొద్దుటూరు, జూలై 1 : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రొద్దుటూరులో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తున్న వైద్యులు సమాజానికి గొప్ప భరోసాగా నిలుస్తున్నారని అన్నారు. వైద్యులు రోగులకు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా ధైర్యాన్ని, నమ్మకాన్ని అందిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. అలాంటి సేవాభావం కలిగిన వైద్యులను సమాజం ఎల్లప్పుడూ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని, వారి త్యాగాలను ఎప్పటికీ మరవలేమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల అభివృద్ధి, వైద్యుల నియామకాలు, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, సేవల విస్తరణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

గత రెండేళ్లలో ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయని మంత్రి పేర్కొన్నారు. బాహ్య, అంతర్గత రోగుల సేవలను వినియోగించుకునే వారి సంఖ్య పెరిగిందని, ప్రజలు ప్రభుత్వ వైద్య వ్యవస్థపై మరింత విశ్వాసం పెంచుకున్నారని చెప్పారు. ఆరోగ్య రంగంలో నాణ్యమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఆరోగ్య రంగ సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయడంలో వైద్యుల పాత్ర కీలకమని మంత్రి అన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో పాటు ప్రజలకు మరింత చేరువయ్యేలా సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వైద్యులందరికీ మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఇదే సేవాభావంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

# వ్యాపారులకు ఊరట..

## గ్యాస్ ధరలు భారీగా తగ్గింపు..!

(మొదటి పేజీ తర్వాత)

19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధరలను భారీగా తగ్గించాయి. ఈ ఏడాదిలో తొలిసారిగా కమర్షియల్ సిలిండర్ ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. బుధవారం నుంచి దేశవ్యాప్తంగా కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సంస్థలు, బేకరీలు, ఇతర వ్యాపార వర్గాలకు నిర్వహణ వ్యయాలు కొంత మేర తగ్గనున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్‌పై రూ.183.50 తగ్గించడంతో ధర రూ.3,113.50 నుంచి రూ.2,930కు చేరింది. కోల్‌కతాలో రూ.174 తగ్గి రూ.3,081.50గా, చండీగఢ్‌లో రూ.181.50 తగ్గింపుతో రూ.2,954.50గా, పట్నాలో రూ.173 తగ్గడంతో రూ.3,227గా నిర్ణయించారు. దేశంలోని ప్రధాన నగరాలన్నింటిలోనూ ఇదే తరహా ధరల కోత అమల్లోకి వచ్చింది.

తెలుగు రాష్ట్రాల్లోని వ్యాపారులకు కూడా ఈ నిర్ణయం ఊరటనిచ్చింది. హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ ధర రూ.176 తగ్గి రూ.3,191కు చేరింది. వంటగ్యాస్‌పై అధికంగా ఆధారపడే హోటళ్లు, ఆహార తయారీ కేంద్రాలు, చిన్న వ్యాపార సంస్థలు ఈ ధరల తగ్గింపుతో కొంత మేర లాభపడనున్నాయి. పెరుగుతున్న నిర్వహణ ఖర్చుల మధ్య ఈ నిర్ణయం వ్యాపార రంగానికి ఉపశమనంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు తగ్గడం ఈ ధరల కోతకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని 60 రోజుల పాటు పొడిగించడం, ప్రపంచ ఇంధన సరఫరాపై ఉన్న ఆందోళనలు తగ్గడం వల్ల చమురు ధరలు దిగివచ్చాయి. దీంతో దేశీయంగా కమర్షియల్ ఎల్‌పీజీ ధరలను తగ్గించే అవకాశం చమురు సంస్థలకు లభించింది.

ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు సాధారణ స్థితికి చేరుకోవడం కూడా ముడిచమురు ధరల తగ్గుదలకు మరో కారణంగా చెబుతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులు స్థిరంగా కొనసాగితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరల్లో మార్పులు చోటుచేసుకునే అవకాశముందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే గృహ వినియోగదారులకు ఈసారి కూడా ఎలాంటి ఊరట లభించలేదు. 14.2 కిలోల డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో చమురు సంస్థలు ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం ఢిల్లీలో గృహ వినియోగ సిలిండర్ ధర రూ.942గా ఉండగా, కోల్‌కతాలో రూ.968, ముంబైలో రూ.941.50, చెన్నైలో రూ.957.50, హైదరాబాద్‌లో రూ.994గా కొనసాగుతోంది. దీంతో గృహ వినియోగదారులు ధరల తగ్గింపుపై మరికొంతకాలం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

# కర్నూలు జీజీహెచ్ పారిశుధ్య కార్మికులకు వైఎస్సార్సీపీ అండ

(మొదటి పేజీ తర్వాత)

కార్మికుల వివరాల ప్రకారం, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో శానిటేషన్ పనుల నిర్వహణ బాధ్యతలను కొత్త కాంట్రాక్టర్‌కు అప్పగించిన అనంతరం, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న తమను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విధుల నుంచి తొలగించారని తెలిపారు. దీంతో ఒక్కసారిగా జీవనోపాధి కోల్పోయి కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

వినతిపత్రాన్ని స్వీకరించిన వైఎస్ జగన్ ఉద్యోగుల సమస్యలను ఓపికగా విని వారి పరిస్థితిపై ఆరా తీశారు. చాలా కాలంగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను అకస్మాత్తుగా తొలగించడం వల్ల వారి కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని వారికి భరోసా ఇచ్చారు. ఉద్యోగాలు కోల్పోయిన కార్మికులకు అవసరమైన న్యాయపరమైన సహాయాన్ని పార్టీ న్యాయ విభాగం ద్వారా అందిస్తామని వైఎస్ జగన్ తెలిపారు. ఉద్యోగాల పరిరక్షణ కోసం చట్టపరంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకునేలా పార్టీ ముందుంటుందని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం అన్ని విధాలా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

కార్మికులు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు. అనేక సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీవనోపాధి కోల్పోయిన తమ కుటుంబాలను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో వైఎస్సార్సీపీ నాయకులు, పార్టీ ప్రతినిధులు, కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైన చర్యలను పార్టీ తరఫున కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌కు కృత్రిమ మేధ ఆధారిత ట్రాఫిక్ వ్యవస్థ

(మొదటి పేజీ తర్వాత)

హైదరాబాద్, జూలై 1 : హైదరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కారాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సూచనలు చేశారు. అనలాగ్ సంస్థ వ్యవస్థాపకుడు, ప్రధాన కార్యనిర్వాహక అధికారి అలెక్స్ కిప్‌మన్, ఎంఈఐఎల్ సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో కృత్రిమ మేధ ఆధారిత ట్రాఫిక్ సిగ్నల్ నిర్వహణ వ్యవస్థను అభివృద్ధి చేసి అమలు చేయాలని సూచించారు. నగరంలో వాహన రద్దీకి అనుగుణంగా ట్రాఫిక్ సిగ్నళ్లు స్వయంచాలకంగా స్పందించే విధంగా వ్యవస్థను రూపొందించాలని కోరారు. వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరంలో రాకపోకలను మరింత సులభతరం చేయడం, ట్రాఫిక్ రద్దీని తగ్గించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రత్యక్ష పరిస్థితులను విశ్లేషిస్తూ ట్రాఫిక్‌ను నియంత్రించే సాంకేతిక వ్యవస్థలను వినియోగంలోకి తీసుకురావడం ద్వారా ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

సమావేశంలో అనలాగ్, ఎంఈఐఎల్ ప్రతినిధులు తమ సంయుక్త భాగస్వామ్యంతో దేశంలో మేధో ఆధారిత మౌలిక వసతుల అభివృద్ధికి రూపొందించిన కార్యాచరణను వివరించారు. హైదరాబాద్‌లో చేపట్టిన ట్రాఫిక్ ప్రయోగాత్మక ప్రాజెక్టు పురోగతిని ప్రభుత్వానికి వివరించారు. మేధో సాంకేతిక వ్యవస్థల ద్వారా ట్రాఫిక్ ప్రవాహాన్ని సమర్థంగా నియంత్రించడం, తక్షణ నిర్ణయాలు తీసుకునే విధానాలను ప్రదర్శించారు. అలాగే మేధో నగరాల నిర్మాణం, కృత్రిమ మేధ ఆధారిత మౌలిక

# శానిటేషన్ కార్మికులు, సూపర్వైజర్ల తొలగింపు నిర్ణయం రద్దు చేయాలి

## డీఎంఈకి సీఐటీయూ వినతి

## ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్



అనంత వైద్యం, జూలై 1: ( అనంత సూర్య ): ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, అనంతపురంలో గత 15--20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న శానిటేషన్ కార్మికులు, సూపర్వైజర్లను వయస్సు (50 సంవత్సరాలు), విద్యార్హతల పేరుతో విధుల నుంచి తొలగించిన నిర్ణయాన్ని వెంటనే రద్దు చేసి, తొలగించబడిన వారందరినీ యథాతథంగా విధుల్లోకి పునరుద్ధరించాలని కోరుతూ సీఐటీయూ అనంతపురం జిల్లా కమిటీ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) గారికి సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో గత 15--20 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో విశేష సేవలందించిన శానిటేషన్ కార్మికులు, సూపర్వైజర్ల అనుభవాన్ని గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కరోనా మహమ్మారి సమ-యంలో ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన ఉద్యోగులను వయ-స్సు, విద్యార్హతల పేరుతో తొలగించడం మానవీయ విలువలకు, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. అలాగే 50 సంవత్సరాల వయోపరిమితి నిబంధనను రద్దు చేయాలని, విద్యార్హతల పేరుతో సూపర్వైజర్ల తొలగింపును ఉపసంహరించుకోవాలని, తొలగించబడిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం--కాంట్రాక్టర్ మధ్య ఉన్న ఒప్పందంలోని ఉద్యోగుల ప్రయోజనాలకు విరుద్ధమైన నిబంధనలను పునఃసమీక్షించాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో సీఐటీయూ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్, జిల్లా కార్యదర్శి ఏటీఎం నాగరాజు, నాయకులు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి, గవర్నర్, మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన సునీత

అనంత సూర్య, జులై. 01: అనంతపురం: ఆ రోజు ముఖ్యమంత్రి





చంద్రబాబు నాయుడు కృషి ఫలితమే.. ఈ రోజు జిల్లాలో మనకు కనిపిస్తున్న సెంట్రల్ యూనివర్శిటీ అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీ తొలి స్నాతకోత్సవ వేడుకలో ఆమె పాల్గొన్నారు. అంతకుమందు స్నాతకోత్సవానికి వచ్చిన భారతదేశ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి జిల్లా నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రి నారా లోకేష్ తో సమావేశమైన సందర్భంగా ఆయన ఎమ్మెల్యే సునీతతో కరచాలనం చేశారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీద ఉన్న గాయాలను ఆమెకు చూయించారు. యువగళం పాదయాత్రలో భాగంగా ధర్మవరం నియోజకవర్గానికి వచ్చినప్పుడు కార్యకర్తలు షేక్ ఇచ్చినప్పుడు అయిన గాయాలు ఇవి అని చెప్పారు. ఆరోజు ప్రజలు, కార్యకర్తలు చూపించిన అభిమానం ఈ గాయాల రూపంలో జ్ఞాపకంగా నిలిచిపోయాయని లోకేష్ అన్నారు. ఎమ్మెల్యే సునీత కూడా ఆ రోజు స్మృతులను గుర్తు చేసుకున్నారు. అనంతరం జిల్లాలోని సహచర ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి స్నాతకోత్సవ వేడుకలో పాల్గొన్నారు. ఏపీ సెంట్రల్ యూనివర్శిటీలో ఇంత మంది ప్రముఖుల మధ్య జరిగిన తొలి స్నాతకోత్సవ వేడుకలో తాను భాగం కావడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రపతి, గవర్నర్ లాంటి గొప్ప వ్యక్తులు పాల్గొన్న ఈ స్నాతకోత్సవం జిల్లా చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. ఇక్కడ చదువుకున్న విద్యార్థుల ఆనందం చూస్తుంటే.. చాలా సంతోషం వేసిందన్నారు. రాష్ట్ర విభజన తర్వాత సెంట్రల్ యూనివర్శిటీని అనంతపురం తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎప్పటికీ రుణపడి ఉంటామన్నారు. ఆ రోజు ఎన్నిఅడ్డంకులు ఎదురైనా, సౌకర్యాలు లేకపోయినా యూనివర్శిటీకి తొలి అడుగు పడేలా చేశారన్నారు. ఈ రోజు ఇంత పెద్ద యూనివర్శిటీ జిల్లాలో ఉండటం ఇక్కడి యువత అదృష్టమని ఎమ్మెల్యే సునీత అన్నారు...

## ఐటీ, ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్ మరియు ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం..







పుట్టపర్తి: బుధవారం ఉదయం పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తో పాటు రెవెన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ గారు, వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ కూడా విచ్చేశారు. మంత్రి గారికి బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత. హిందూపురం ఎంపీ బికే. పార్థసారథి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ధర్మవరం టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్,సింగనమల్ల ఎమ్మెల్యే బండారు శ్రావణి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పుట్టపర్తి తహశీల్దార్ సంహిత తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు

# రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కి ఘన స్వాగతం

అనంత కలెక్టరేట్ జులై 1 (అనంత సూర్య ): బుక్కరాయసముద్రం సమీపంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రథమ స్నాతకోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రాంగణానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు రాష్ట్ర మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు, ఎంపీ లు, ఎమ్మెల్సీ లు ప్రభుత్వ ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. వీరిలో రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ



మంత్రివర్యులు నారా లోకేశ్, ఆర్థిక ఁ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, రాయదుర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప,తదితరులు పాల్గొన్నారు.

## తొలి స్నాతకోత్సవ కార్యక్రమం చరిత్రలో చిరస్థాయిగా ఉంటుంది...

# ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

అనంత కలెక్టరేట్ జులై 1 (అనంత సూర్య ): భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము తోపాటు వేదికపైన వెలుపల విచ్చేసిన విశిష్ట అతిథుల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా, విశిష్టమైన అవకాశంగా భావిస్తున్నానని ఎపి గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. కేంద్రీయ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం ఈ విశ్వవిద్యాలయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని

ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రాష్ట్ర ప్రజల హృదయాలలో ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలనే భారత ప్రభుత్వం ఇచ్చిన హామీ ఫలితంగానే ఈ విశ్వవిద్యాలయం ఆవిర్భవించిందని గుర్తు చేశారు.

2018లో ఈ విశ్వవిద్యాలయం స్థాపించబడిన రాయలసీమ ప్రాంతానికి విశిష్టమైన చారిత్రక ప్రాధాన్యం ఉందన్నారు. మహామహుడు శ్రీకృష్ణదేవరాయలు పాలించిన విజయనగర సా-మ్రాజ్యానికి ఈ ప్రాంతం అంతర్భాగంగా ఉండేదని రాయలసీమ ఖనిజ సంపదకు, పట్టు పరిశ్రమకు,ఉద్యాన పంటల సాగుకు ప్రసిద్ధి చెందిన ప్రాంతమన్నారు. విశ్వవిద్యాలయం నెలకొన్న అనంత నగరం విద్యా రంగంలో ప్రముఖ కేంద్రంగా పేరుగాంచిందన్నారు. ఇదే ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, శ్రీ సత్యసాయి ఉన్నత విద్యా సంస్థ, ప్రభుత్వ వైద్య కళాశాల, శతాబ్దానికి పైగా చరిత్ర కలిగిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలతో పాటు అనేక ఇంజినీరింగ్ కళాశాలలు సమీప ప్రాంతాలలో ఉన్నాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం స్థాపన రాష్ట్ర ఉన్నత విద్యా రంగంలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికిందని సామాజిక, సాంస్కృతిక అవసరాలకు అనుగుణంగా వినూత్న విద్యా కార్యక్రమాలను రూపొందిస్తూ, రానున్న సంవత్సరాలలో ఈ విశ్వవిద్యాలయం వేగవంతమైన




అభివృద్ధిని సాధించగలదనే విశ్వాసం తనకు ఉందన్నారు.

విలువల ఆధారిత విద్యను అందిస్తూ, పరస్పర చర్చలకు ప్రాధాన్యం కలిగిన బోధనా విధానంతో పాటు ప్రత్యక్ష అనుభవానికి ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను విజ్ఞానవంతులుగా, బాధ్యతాయుతమైన భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఈ విశ్వవిద్యాలయం సమగ్ర చర్యలు చేపట్టడం తనకు సంతోషాన్ని కలిగిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఈ లక్షణాలే నూతన విశ్వవిద్యాలయానికి ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తాయని తాను విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

పరిశ్రమలతో సక్రియ భాగస్వామ్యాన్ని ఏర్పరచుకొని, స్వల్ప, దీర్ఘకాలిక వృత్తి విద్యా కోర్సుల ద్వారా అనుభవాధారిత విద్యను అందించేలా, విద్యార్థుల అవసరాలతోపాటు ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని బహుళ విభాగాల కోర్సులను ప్రవేశపెట్టాలనే లక్ష్యంగా విశ్వవిద్యాలయం పెట్టుకున్నట్లుతన దృష్టికి వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు.

జాతీయ విద్యా విధానం--2020 విద్యార్థులు విజ్ఞానశాస్త్రంతో పాటు కళలను, లేదా ఒక ప్రధాన విద్యా విభాగంతో పాటు మరో విభాగాన్ని ఉపవిషయంగా అభ్యసించేలా బహుళ విభాగాల విద్యా విధానాన్ని బలంగా ప్రోత్సహిస్తోందన్నారు. ఈ విధానం సంప్రదాయ విద్యా విభాగాల మధ్య ఉన్న గోడలను తొలగిస్తూ, విద్యార్థులు తమ ఆసక్తులకు అనుగుణంగా విభిన్న అంశాలను అధ్యయనం చేసే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. అదే సమయంలో విమర్శనాత్మక ఆలోచన, సమస్యల పరిష్కార సామర్థ్యం వంటి విస్తృత నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు దోహదపడుతుందన్నారు. ఎంపిక ఆధారిత క్రెడిట్ విధానం, విద్యార్థులకు అనుకూలమైన బహుళ ప్రవేశ--నిష్క్రమణ అవకాశాల ద్వారా సమగ్ర, సమన్వయపూర్వక విద్యను అందించడమే జాతీయ విద్యా విధాన లక్ష్యమన్నారు.

ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వంటి ఉన్నత విద్యా సంస్థలు 'ఆత్మనిర్భర్ భారత్' అనే స్వావలంబన భారత నిర్మాణ లక్ష్యాన్ని బలోపేతం చేయడంలో అత్యంత కీలకమైన పాత్రను పోషించాల్సిన అవసరం ఉందన్నారు.

స్వావలంబన సాధన దిశగా ముందుకు సాగుతూ, 'వికసిత్ భారత్ ఏ2047' సంకల్పాన్ని సాకారం చేసుకునేందుకు భారతదేశం కృషి చేస్తున్న ఈ త-రుణంలో, దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసే అత్యున్నత నైపుణ్యాలు కలిగిన మానవ వనరులను తీర్చిదిద్దడంలో బలమైన ఉన్నత విద్యా వ్యవస్థ అత్యంత కీలకమైనదిగా నిలుస్తుందన్నారు.

విద్యా జీవితానికి పట్ట భద్రత ఒక ముగింపు కాదని ఇది జీవిత ప్రయాణంలో ఒక నూతన అధ్యాయం ఆరంభం మాత్రమేనన్నారు. నేర్చుకోవడం ఎన్నటికీ ఆపవద్దని నిరంతరం అభివృద్ధి చెందుతూ లక్ష్యాలను సాధించే దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. కలలను సాకారం చేసుకునే ప్రయత్నంలో ఎప్పుడూ వెనుకడుగు వే-యవద్దని ఈ సందర్భంలో స్వామి వివేకానంద గారి ప్రేరణాత్మక వాక్యాలు తనకు గుర్తుకు వస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రుల కృషికి ఫలితం లభించిన సంతోషకరమైన రోజని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం వారు కన్న కలలు నెరవేరుతున్న సందర్భం ఇదేనన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లి దండ్రుల త్యాగం, అంకితభావం, ప్రేమ, ప్రోత్సాహం ఎంతో గొప్ప పాత్ర పోషించాయన్నారు. అందరికీ హృదయపూర్వక అభినందనలు అంటూ గవర్నర్ చెప్పుకొచ్చారు. స్నాతకోత్సవానికి తనను ఆహ్వానించి, గౌరవప్రదమైన కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.ఎ. కోరి కి గవర్నర్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన ఆలోచనలను అన్వేషించే, నూతన జ్ఞానాన్ని సంపాదించే ధైర్యాన్ని పెంపొందించుకోండి - భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అనంత కలెక్టరేట్ జులై 1 (అనంత సూర్య ): భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము బుధవారం ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురములో జరిగిన ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ వారు , రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్, రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేశ్ , రాష్ట్ర ఆర్థిక ఁ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శా-సనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ , కేంద్రీయ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డా.శంకరఆచార్య, ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి,తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక దినం మాత్రమే కాదని, ఈ యువ సంస్థ ప్రస్థానంలో ఇది ఒక కీలకమైన మైలురాయి అని అన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే సంస్థగా మారడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక దీర్ఘకాలిక దార్శనికతను అభివృద్ధి చేసుకుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల పట్ల, ముఖ్యంగా నాణ్యమైన విద్యకు సంబంధించిన లక్ష్యాల పట్ల దీనికున్న నిబద్ధత, సమ్మిళిత మరియు సమానత్వ అభివృద్ధి పట్ల బాధ్యతా స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం ఒక శ్రేష్ఠతా కేంద్రంగా ఆవిర్భవించి, 2047 నాటికి వికసిత్ భారత్ దార్శనికత సాకారానికి గణనీయంగా దోహదపడుతుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. పట్టభద్రులైన విద్యార్థులను ఉద్దేశిస్తూ స్నాతకోత్సవం వారి సంవత్సరాల అంకితభావం, పట్టుదల, కఠోర శ్రమకు పరాకాష్ట అని అన్నారు. విద్యార్థులు కలలతో విశ్వవిద్యాలయంలో ప్రవేశించారని మరియు జ్ఞానం, ఆత్మవిశ్వాసం తోపాటు వారికి కొత్త అవకాశాల తలుపులు తెరిచే డిగ్రీతో బయటకు వెళు_న్నారన్నారు. విద్యార్థుల విజయం వారి సొంత కఠోర శ్రమ





ఫలితమే అయినప్పటికీ, అది వారి తల్లిదండ్రుల త్యాగాలు, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం మరియు సమాజ మద్దత-ుతో కూడా రూపుదిద్దుకుందని రాష్ట్రపతి అన్నారు. అందువల్ల, సమాజానికి తిరిగి సేవ చేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఉపాధి కల్పించే పారిశ్రామికవేత్తలుగా, ఆవిష్కరణలను నడిపించే శాస్త్రవేత్తలుగా, ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులుగా, సమాజ సేవ చేసే దాతలుగా మారినా, వారి విద్య అణగారిన వర్గాలకు బలంగా మారాలన్నారు. సాంకేతిక పురోగతులు ప్రతి రంగాన్ని మారుస్తున్నాయని వేగంగా మారుతున్న ప్రపంచంలో, డిగ్రీ సంపాదించడంతో చదువు ముగిసిపోకూడదన్నారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు నిరంతరం అనుగుణంగా మారే తపన విద్యార్థులకు గొప్ప బలాలలో ఒకటిగా ఉంటుందన్నారు. కొత్త ఆలోచనలను అన్వేషించడానికి, కొత్త జ్ఞానాన్ని సంపాదించడానికి ధైర్యాన్ని పెంపొందించుకోవాలని ఆమె వారికి సూచించారు.

నేర్చుకోవాలనే తపన, పట్టుదల, నూతన ఆవిష్కరణలు చేసే మన యువత మన అమూల్యమైన జాతీయ సంపద అని రాష్ట్రపతి అన్నారు. తమ జ్ఞానాన్ని సృజనాత్మకత, పట్టుదల, బాధ్యతా భావంతో మేళవించడం ద్వారా, మన యువత సవాళ్లను అవకాశాలుగా మార్చుకుని, మరింత సమ్మిళిత, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణానికి దోహదపడగలరన్నారు. నైతిక విలువలను అలవర్చుకోవడం విద్యార్థులకు ఎంతో సహాయపడుతుందని రాష్ట్రపతి చెపా-ఁరు. నిజాయితీ, కరుణ,సానుభూతి, ప్రకృతి పట్ల గౌరవం అనేవి కేవలం ఉన్నతమైన నైతిక ఆదర్శాలు మాత్రమే కాదని, అవి సంపూర్ణ అభివృద్ధికి పునాదులని ఆమె అన్నారు. ఈ గుణాలు వారి జీవితాన్ని సుసంపన్నం చేసుకోవడానికి, సమాజానికి, దేశానికి అర్థవంతంగా తోడ్పడటానికి వీలు కల్పిస్తాయన్నారు. యువత యొక్క శక్తి, ప్రతిభ, నిబద్ధత ద్వారా మాత్రమే వికసిత భారత్ దార్శనికతను సాకారం చేసుకోగలమని రాష్ట్రపతి అన్నారు. విద్యార్థులు ఏ మార్గాన్ని ఎంచుకున్నా అంకితభావంతో, నిజాయితీతో శ్రేష్ఠతను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా పట్ట భద్రతలో ప్రత్యేక విజయం సాధించిన కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు బంగారు పథకాలను గౌరవ భారత రాష్ట్రపతి బహుకరించారు. అంతకుముందు గౌరవఎ భారత రాష్ట్రపతి వారి ని, రాష్ట్ర గవర్నర్ వారి ని, మంత్రివర్యులు నారా లోకేశ్ ని, మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ని ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ.కోరి శాలువా కప్పి జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా ఎస్పీ జగదీష్, ఎస్టీ కమిషన్ సభ్యులు వెంకటప్ప, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, ఆయా శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యక్రమం



అనంతపురం రూరల్, జూలై 01, అనంత సూర్య : అనంతపురం రూరల్ మండలంలో ప్రజా సమస్యలు పరితగతిన పరిష్కరించేందుకు ప్రతి సోమవారం ప్రత్యేక రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అనంతపురం రూరల్ మండల తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ వెల్లడించారు. బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించే పీ.జీ.ఆర్.ఎస్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రాముఖ్యత కలిగి ఉందని, పిజిఆర్ఎస్ లో అర్జీలు సమర్పించే సమయంలోనే అర్జీదారునికి ఎన్ని రోజులలోపు సమస్య పరిష్కారం అవుతుంది అనే దానిని పొందుపరిచి ఎండార్స్మెంట్ ను అందజేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసమే రెవెన్యూ క్లినిక్ నూతన కార్యక్రమాన్ని ప్రతి సోమవారం నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు రెవెన్యూ క్లినిక్ లో 204 అర్జీలు స్వీకరించామని, అందులో 74 అర్జీలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. మిగిలిన అర్జీలు కూడా పరిశీలనలో ఉన్నాయని, వాటిని కూడా వర్తి గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన భూ సమస్యలు, ఇతర ప్రజా వినదులను నేరుగా స్వీకరించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించేందుకు కృషి చేస్తామని తహసిల్దార్ తెలియజేశారు. పట్టా భూములు చుక్కల భూములుగా నమోదు అయ్యి ఉంటే.. వాటిని పరిష్కరించేది కూడా వీలు ఉంటుందని తెలియజేశారు. ప్రజలు ప్రతి సోమవారం నిర్వహించే నూతన రెవెన్యూ క్లినిక్ ను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ కోరారు.

తహసిల్దార్ కు కృతజ్ఞతలు రైతు ఈశ్వరయ్య కొన్ని నెలలుగా నెలకొన్న తన సమస్యను పరిష్కరించినందుకు కామరపల్లి గ్రామానికి చెందిన రైతు ఈశ్వరయ్య అనంతపురం రూరల్ మండలం తహసిల్దార్ ఉదయ్ భాస్కర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కామరపల్లి పొలం సర్వేనెంబర్ 118 తనకు 4.69 ఎకరాల భూమి ఉందని అయితే అందులో రెండు ఎకరాలు మాత్రమే తనదని మిగిలినది 124 సర్వే నెంబర్ లో ఉంది. దీనిపై తహసిల్దార్ కు వినతి రూపంలో విన్నవించడం జరిగిందన్నారు. అనతి కాలంలోనే తహసిల్దార్ తన సమస్యపై చొరవ చూపి పరిష్కారం చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సర్వజన ఆస్పత్రిలో.. డీఎంఈకి అవినీతి షాక్!









- తనిఖీల్లో వెలుగులోకి వాస్తవాలు
- మామూళ్ల జోరు.. రోగుల పట్ల సిబ్బంది బేజారు
- రోగుల బంధువుల ఆరోపణలపై డీఎంఈ విచారణకు ఆదేశం
- తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని ఘాటుగా హెచ్చరికలు

*అనంతపురం, జులై 1 అనంత సూర్య :*

అనంతపురం జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రి లో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలను చూసి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ విష్ణువర్ధన్ షాక్‌కు గురయ్యారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు జరుగుతుండగానే అక్కడి కొందరు సిబ్బంది, అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం, అలసత్వం, అక్రమాలను సాక్షాత్తు రోగుల తరపు బంధువులే ఆధారాలతో పాటు డీఎంకు సుస్పష్టంగా వివరించారు. డబ్బులేని మాలాంటి పేదలు ఎంతో నమ్మకంతో ఇక్కడికి వస్తే ఇక్కడ అడుగడుగునా మామూళ్లు మామూలుగానే ఇవ్వాలి అన్నట్లుగా బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని కన్నీరు మున్నీరుగా డీఎంఈ సమక్షంలోనే విలపించారు. ధర్మాస్పత్రిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై పలువురు మీడియా సోదరులు సైతం మిల్క్ బ్యాంకు మొదలు.. రక్తనిధి నర్సింగ్ చార్ట్ నమోదులో జరుగుతున్న అక్రమాలు.. ఇలా పలు అంశాల్లోని అవినీతిని ఆయన దృష్టికి తీసుకెళ్లి తీసుకొచ్చారు. గతంలో ప్రచురించిన పలు పత్రిక కథనాలను కూడా డీఎంఈ విష్ణువర్ధన్ ప్రత్యేకంగా ఆరా తీయడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మీడియా ముఖంగానే.. తప్పు చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని విచారణకు ఆదేశించి తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

**బుధవారం ప్రభుత్వ ధర్మాస్పత్రిలో డిఎంఈ తనిఖీల్లో చోటుచేసుకున్న పలు అంశాలను కూలంకుషంగా పరిశీలిస్తే..** కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ అడిషనల్ డీఎంఈతో కలిసి ఆయన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రితో పాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సూపరింటెండెంట్ మల్లీశ్వరి, ఇంచార్జ్ ఆర్ఎంఓ హేమలతలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రోగులకు అందిస్తున్న వైద్యంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కనీస సేవలను అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇందులో భాగం గా వార్డులలో ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్న ఇక్కడి సుపరిం టెండెంట్ మల్లేశ్వరి ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య అంశాలను ఆయన తన సెల్ ఫోన్లో బంధించి ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికను అందిస్తానని ఈ సందర్భంగా డీఎంఈ స్పష్టం చేశారు.

### అడిగింది ఇచ్చుకో.. వీల్ చైర్ పట్టుకుపో !

డీఎం సమక్షంలోనే బాధితురాలి కన్నీటి వేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులను ఒక వార్డు నుంచి మరో వార్డుకు తరలించాలన్న డిశ్చార్జ్ చేసి తీసుకువెళ్లాలన్నా.. తమ సెల్ ఫోన్ కుదువ పెట్టే దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందని బాధితురాలు శోభ డీఎంఈ ముందు ఆవేదనను వ్యక్తం చేశారు. కనీస కనికరం లేకుండా కొందరు సిబ్బంది బరి తెగింపు వ్యవహారాలకు పాల్పడుతున్నారని, రోగులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ముందు కన్నీటి పర్యంతమయ్యారు. తన తల్లిని ఇంటికి తీసుకు వెళుతున్నానని, ఆటో వద్దకు తరలించేందుకు వీల్ చైర్ అడిగితే.. తన సెల్ ఫోన్‌ను వారి వద్ద ఉంచుకొని వీల్ చైర్ అందించారని ఆవేదనను వ్యక్తం చేసింది. అందుకు ఆగ్రహించిన డీఎం అక్కడ సిబ్బందిని ఓ రేంజ్ లోనే ఉతికి ఆరేశారు. ఎందుకింత దౌర్భాగ్య స్థితికి దిగజారారని అధికారుల తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలను మొత్తం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తప్పు చేసేవారిపై తప్పకుండా చర్యలు తీసుకునేలా చూస్తామని మీడియా ముఖంగా ఎందరో బాధితులకు డీఎంఈ విష్ణువర్ధన్ హామీ ఇచ్చారు.

### వైసీపీ నేత రమేష్ గౌడ్ అందుబాటులో లేకపోయినా..

# ఉప్పొంగిన అభిమానం





*అనంతపురం, జులై 1 అనంత సూర్య :*

వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బీసీ నేత రమేష్ గౌడ్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా, అట్టహాసంగా జరిగాయి. రమేష్ గౌడ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమానులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు, వేడుకలు నిర్వహించారు. బీసీ రమేష్ గౌడ్ అందుబాటులో లేకపోయినా.. ఆయన అభిమానులు, వైసీపీ శ్రేణులు, యువకులు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. అనంతపురం నగరంలోని ఏ7 కన్వర్షన్ హాలులో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రమేష్ గౌడ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

### హోరెత్తిన బైక్ ర్యాలీ :



రమేష్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని యువత భారీ బైక్ ర్యాలీని నిర్వహించింది. వందలాది బైక్‌లతో యువకులు జై జగన్, జై రమేష్ గౌడ్ అంటూ నినాదా లు చేస్తూ ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ నగరంలో పండుగ వాతావరణా న్ని తీసుకు వచ్చింది. జగన్, రమేష్ గౌడ్ చిత్రపటంతో అభిమా నులు ర్యాలీ చేపట్టారు. అనంతరం జిల్లాపరిషత్‌లోని దివంగత నేత వైఎస్ఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశా రు. అనంతరం పలువురు యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. అత్యవసర సమయాల్లో ప్రాణాలు కాపాడేందుకు యువత రక్తదానం చేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పేదలకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలలో రోగులకు, వృద్ధులకు పండ్లను పంపిణీ చేసి రమేష్ గౌడ్‌పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అలాగే అనంతపురంతోపాటు కళ్యాణదుర్గం, రాయదుర్గం, ధర్మవరం, హిందూపురం తదితర ప్రాంతాలతోపాటు రాష్ట్రవ్యా ప్తంగా అన్ని జిల్లాల్లో రమేష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ఆయా ప్రదేశాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్షులు వి.బి.భాస్కర్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు కేశవకు మార్, నగర అధ్యక్షులు భరత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కురుగుంట మనోజ్ కుమార్, రాజశేఖర్ కురువ, ప్రవీణ్, శైలేష్, చరణ్, ఈడిగ సంఘం పెద్దలు పాలచర్ల ఆది నారాయణప్ప, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర కుమార్ గౌడ్, రేణుక ఎల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నాగేశ్వరరావు, రామ్మో హన్ గౌడ్, శ్యాంబాబు, నక్కల చంద్ర, నమల్లికార్జున, ఈశ్వరయ్య, శివానంద, చిన్నరాయుడు, బల రాముడు, వరుణ్, మధు, ఎస్సీ జనసంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు దాసగానిపల్లి కుళ్లాయప్ప, సాకే కుళ్లాయప్ప, రాంప్రసాద్, నిడిగల్లు ధను, మేకల రమేష్, పెద్దన్న, సాయి, వైసీపీ నాయకులు లబ్బే రాఘవ, తాడిమర్రి నరేంద్ర, అంకె తేజ, హేమ కిరణ్, చంద్రశేఖర్ యాదవ్, సిద్దు, మోహన్, గణేష్, వంశి, బాలాజీ, ఇమ్రాన్, సుహేల్, దూదు పాల్గొన్నారు.







ఈ సందర్భంగా రమేష్ గౌడ్ అందుబాటులో లేకపోయిన ప్పటికీ.. ఫోన్ ద్వారా మాట్లాడారు. తనపై ఇంతటి ప్రేమాభిమానాలు చూపిస్తున్న వైసీపీ కుటుంబ సభ్యులకు, యువతకు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల సోదరులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మీరిచ్చిన ఈ ఉత్సాహంతో భవిష్యత్తులో ప్రజాసేవలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతా నని పేర్కొన్నారు.

## వడ్డెర సంఘం ఆధ్వర్యంలో దేవళ్ళ మురళి జన్మదిన వేడుకలు

### వడ్డెర జాతి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తా: దేవళ్ళ మురళి



అనంతపురం, జూలై 1 అనంత సూర్య : అనంతపురం నగరంలోని తన స్వగృహంలో వడ్డెర కార్పొరేషన్ మాజీ చైర్మన్, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవళ్ళ మురళి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, యువకులు, కుల బాంధవులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని గజమాలతో ఘనంగా సత్కరించి, భారీ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కుంచపు వడ్డే వెంకటేశులు మాట్లాడుతూ.. దేవళ్ళ మురళి వడ్డెర సమాజం కోసం ఎన్నో సంవత్సరాలుగా నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. వడ్డెరల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో, సమాజ అభివృద్ధికి పాటుపడడంలో, యువతకు ప్రోత్సాహం అందించడంలో ఆయన పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. వడ్డెర జాతికి ఆయన అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఇంకా ఎక్కువ సేవ చేయాలని ఆకాంక్షించారు. దేవళ్ళ మురళి మాట్లాడుతూ, తనకు లభిస్తున్న గౌరవం, ఆదరణ అంతా వడ్డెర జాతి కుల బాంధవుల ప్రేమ, ఆశీస్సుల ఫలితమేనని అన్నారు. తనపై నమ్మకం ఉంచి అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. వడ్డెర జాతి హక్కులు, అభివృద్ధి, సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతానని, సమాజానికి తన శక్తిమేర సేవ చేస్తానని స్పష్టం చేశారు. తన జన్మదిన సందర్భంగా ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా, అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, మీ అందరి ఆశీస్సులు, సహకారంతో వడ్డెర సమాజ అభ్యున్నతి కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని దేవళ్ళ మురళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు, రాష్ట్ర కార్యదర్శి వడ్డే సిమెంట్ పోలన్న, గుంతకల్ మునిస్వామి , జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, ఆకులేడు వడ్డే గంగ, వడ్డే నరేష్, వడ్డే బ్రహ్మయ్య, కోటాలపల్లి నాగేష్ , సుబ్బరాయుడు, వెంకటరాముడు , హర్షవర్ధన, గోవిందు, శ్రీనివాసులు, పర్వతయ, బ్రహ్మయ్య, ఆదినారాయణ, లక్ష్మన్న, విష్ణు, రోటరీ పురం రవి, కిష్ట , వడ్డర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405